క్లుప్తంగా

వైభవంగా వెంకమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట



అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తున్న ఎంపీ మోపిదేవి

చెరుకుపల్లి: మండలంలోని తుమ్మలపాలెం గ్రామంలో పిట్టువారి ఇలవేల్పు శ్రీ సముద్రాల వెంకమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట, పూజా కార్యక్రమాలు గురువారం వైభవంగా జరిగాయి. ఎంపీ మోపిదేవి వెంకట రమణారావు ముఖ్య అతిథిగా పాల్గొని, అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేశారు. స్వర్ణ శ్రీనివాసశర్మ గ్రామ పెద్దలతో కలసి ఎంపీ మోపిదేవికి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. యాగ శాలలో ప్రత్యేక హోమగుండ పూజ జరిపించారు. ఆలయంలో అన్న సంతర్పణ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీ.. కమిటీ సభ్యులకు రూ.లక్ష విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మత్తి దివాకర రత్న ప్రసాద్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ డి.వెంకటేశ్వరరెడ్డి, పైనం ఏడుకొండల రెడ్డి, పిట్లు కిరణ్ కుమార్‌రెడ్డి(అప్పిరెడ్డి) చీరాల ప్రసాద్‌రెడ్డి, పిట్టు శివ సముద్రాలు, కామినేని కోటేశ్వరరావు, చెన్ను కోటేశ్వరరావు పాల్గొన్నారు.

నేడు నీటి సరఫరా నిలుపుదల..

బాపట్ల: మంచినీటి పైపులైన్ల మరమ్మతులు కారణంగా.. పట్టణంలోని చెంగల్రాయుడుతోట, వివేకానంద కాలనీల్లో శుక్రవారం నీటి సరఫరా నిలుపుదల చేయనున్నట్లు కమిషనర్ ఎ.భానుప్రతాప్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మరమ్మతులు అనంతరం శనివారం నీటి సరఫరా కొనసాగుతుందని పేర్కొన్నారు.

విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

నిజాంపట్నం: నిజాంపట్నం జడ్పీ హైస్కూల్లో గురువారం ఉమ్మడి గుంటూరు జిల్లా పల్లవ సేన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గత విద్యా సంవత్సరంలో ప్రతిభ కనబరిచిన పదో తరగతి విద్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుమతులు అందించారు. విద్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుమతులను అందించడంపై ప్రధానోపాధ్యాయురాలు సరళ హర్షం వ్యక్తం చేశారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ నగదు బహుమతులు రూ.2116లు, రూ.1116లు, రూ.816లు, 4వ బహుమతి రూ.516లు ఎంపీపీ మోపిదేవి విజయ నిర్మల హరనాథబాబు అందించారు. కార్యక్రమంలో పల్లవ సేన జిల్లా అధ్యక్షుడు మోపిదేవి శివనాగరాజు, ప్రధాన కార్యదర్శి పీతా నాగబాబు, పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కత్తిసాము పోటీలకు హైవెండ్ విద్యార్థుల ఎంపిక



విద్యార్థులను అభినందించిన ఉపాధ్యాయులు

కర్లపాలెం: రాష్ట్రస్థాయి కత్తిసాము పోటీలకు తమ పాఠశాలలోని 9వ తరగతి విద్యార్థులు ఎస్.లీలా సీతారామిరెడ్డి, కె.నాగజ్యోతి ఎంపికయ్యారని కర్లపాలెం హైవెండ్ హైస్కూల్ హెచ్ఎం డి.ఏసోబు, డైరక్టర్ పి.చాందిని తెలిపారు. విద్యార్థులను గురువారం హైస్కూల్‌లో అభినందించారు. హెచ్ఎం ఏసోబు మాట్లాడుతూ.. జిల్లా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 23న చింతాయపాలెం హైస్కూల్‌లో అండర్ -19 విభాగంలో పోటీలు జరిగినట్లు తెలిపారు. కర్నూలులో ఈ నెల 27, 28 29 తేదీల్లో జరుగనున్న రాష్ట్రస్థాయి కత్తిసాము పోటీలకు తమ విద్యార్థులు జిల్లా తరపున ప్రాతినిధ్య వహిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ పి.సాయిబాబు, పీఈటీ ఆర్.గోపీ చంద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రూ.20 లక్షలతో.. సీసీ రోడ్లు ప్రారంభం

బాపట్ల అర్బన్: అప్పికట్ల గ్రామంలో గురువారం ఎమ్మెల్యే కోన రఘుపతి సీసీ రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గడప గడపకు కార్యక్రమం ద్వారా.. సచివాలయానికి వచ్చిన నిధులతో అప్పికట్లలోని ఎస్సీ కాలనీ, జడ్పీహెచ్ఎస్ వద్ద రోడ్లను నిర్మించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు కుర్రా రాంబాబు, సర్పంచ్ గుత్తికొండ రజిని, ఎంపీటీసీ రమాదేవి, వీఆర్వో అబ్దుల్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో సరస్వతీ దేవి పూజ

ఐలవరం(భట్టిప్రోలు): వసంత పంచమిని పురస్కరించుకుని గురువారం భట్టిప్రోలు విశ్వశాంతి, ఐలవరం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో సరస్వతీ దేవి పూజను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు కాటూరి లక్ష్మీన్నారాయణ, కరస్పాండెంట్ ఎంపీ వెంకట్రావు, హెచ్ఎం ఫణి పార్థసారథి ఉపాధ్యాయులు బద్రీ నాథ్, కృష్ణారెడ్డి, రవి రామకిషోర్, తదితరులు పాల్గొన్నారు.

ఎందరో మహానుభావుల త్యాగం.. నేటి గణతంత్ర భారతం



స్వాతంత్ర్య సమర యోధుల స్థూపం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కోన రఘుపతి



రేపల్లె పార్టీ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న ఎంపీ మోపిదేవి

పిట్టలవానిపాలెం: ఎందరో మహానుభావుల త్యాగ ఫలమే నేటి మన గణతంత్ర భారతదేశమని బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి పేర్కొన్నారు. ఖాజీపాలెం డిగ్రీ కళాశాలలో గురువారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్వాతంత్ర్య సమర యోధుల స్థూపాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. స్వాతంత్ర్య సమర యోధులను స్మరించుకోవడం మనందరి బాధ్యతన్నారు. గణతంత్ర దినోత్సవం సదర్భంగా కళాశాలలో రక్తదాన శిబిరం నిర్వహించారు. కళాశాల పాలక మండలి అధ్యక్షుడు డాక్టర్ మంతెన నరసరాజు ఆధ్వర్యంలో 35 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. సర్పంచ్ కుంతం అనూష ప్రసన్నరాజు, వైస్ ఎంపీపీ దెందుకూరి సీతారామరాజు, అలకాపురం సర్పంచ్ మంతెన గంగరాజు, సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ మంతెన శ్రీనివాసకుమార్, ఉపాధ్యక్షుడు మంతెన శివరామ రాజు, జాయింట్ సెక్రెటరీ మంతెన కృష్ణంరాజు, ప్రిన్సిపల్ డాక్టర్ టి.శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కర్లపాలెంలో.. గణతంత్ర వేడుకలు

కర్లపాలెం: గణతంత్ర దినోత్సవ వేడుకలను మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో ఎ.ఎలీషా బాబు, రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దార్ జి.కేశవ నారాయణరావు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. మహాత్మాగాంధీ, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జాతీయ పతాక వందనం గావించారు. కార్యక్రమంలో ఎంపీపీ యారం వనజ, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు పి.సుబ్బారావు, కో–ఆప్షన్ సభ్యుడు అమీర్‌బేగ్, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు. కర్లపాలెం పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐ సాంబశివరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అంబేడ్కర్ యువజన సేవా సమాఖ్య ఆధ్వర్యంలో కర్లపాలెం ఐలాండ్ సెంటర్‌లోని బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఘనంగా 74వ గణతంత్ర దినోత్సవం

చెరుకుపల్లి: గణతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ మత్తి దివాకర రత్నప్రసాద్ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, జాతిపిత మహాత్మా గాంధీ చిత్ర పటాలకు పూల మాలలతో వేసి, నివాళులర్పించారు. తహసీల్దారు కార్యాలయంలో ఎమ్మార్వో ప్రశాంతి, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై డి.వెంకట కొండారెడ్డి, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్ భాను బాయ్ జాతీయ పతాకం ఆవిష్కరించి, గౌరవ వందనం స్వీకరించారు.

స్వాతంత్ర్య సమర యోధులను ఆదర్శంగా తీసుకోవాలి

పిట్టలవానిపాలెం: నేటి యువతరం స్వాతంత్ర్య సమరయోధులను ఆదర్శంగా తీసుకోవాలని ఎంపీపీ షేక్ బాజి పేర్కొన్నారు. గురువారం 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంఈఓ వి.వెంకటేశ్వరరావు, ఎంపీడీఓ కె.పద్మజ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. గణతంత్ర దినోత్సవాలను అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో..అలాగే చందోలు పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐ దాసు నిర్వహించారు.

అమర వీరులను స్మరించుకుందాం..

బాపట్ల: బాపట్ల వ్యవసాయ కళాశాలలో 74వ గణతంత్ర వేడుకలు గురువారం జరిగాయి. కళాశాల డీన్ డా. వి.శ్రీనివాసరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. భారత రాజ్యాంగ నిర్మాత డా, బీఆర్ అంబేడ్కర్ సేవలను ఆయన కొనియాడారు. ఉత్తమ సేవలు అందించిన బోధనేతర సిబ్బంది వై.కిరణ్ కుమార్‌ను, రిటైర్డు ఉద్యోగి కె.శంకర రావును బంగారు పతకాలతో సత్కరించారు. ఉత్తమ ఎన్‌సీసీ కేడెట్ జగదీష్ నాయక్ రెండు బంగారు పతకాలను అందుకున్నారు. ఎన్‌సీసీ పరేడ్.. అతిథులను విశేషంగా ఆకర్షించింది. వివిధ విభాగ శాఖాధిపతులు, డా, లాల్ అహ్మద్, డా, డి.రమేష్, డా, కేఎన్ శ్రీనివాసులు, ఎన్‌సీసీ అధికారులు, హాస్టల్ వార్డెన్లు పాల్గొన్నారు.

ఘనంగా గణతంత్ర వేడుకలు..

నగరం: గణతంత్ర దినోత్సవ సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య ఆధ్వర్యంలో ఎంపీడీవో ఎస్.రాధా రమణ జాతీయ జెండాను అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మాన్యం నాగమణి పాల్గొన్నారు. తహసీల్దారు ఎం.శ్రీనివాసరావు, ఎస్ఐ రామకృష్ణ. ఎస్వీఆర్ఎం కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ, సామాజిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రత్నకుమారి జాతీయ జెండాను అవిష్కరించారు. ధూళిపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని గర్భిణులకు ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య ప్రోటీన్స్ పంపిణీ చేశారు. పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ భవానిశ్రీ 20 మందికి తన సొంత నిధులతో ప్రోటీన్స్‌ను అందజేశారు.

రేపల్లెలో..గణతంత్ర వేడుకలు

రేపల్లె: రాజ్యసభ సభ్యుడు, బాపట్ల జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు మోపిదేవి వెంకటరమణారావు గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో గురువారం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జెండా వందనం గావించారు. ప్రాణాలను కూడా లెక్క చేయకుండా బ్రిటీష్ వారిని తరిమికొట్టి.. బానిసత్వం నుంచి విముక్తి కలిగించిన.. ప్రతి స్వాతంత్ర్య సమర యోధుని త్యాగం మరువలేనిదన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ గడ్డం రాధాకృష్ణ మూర్తి, మున్సిపల్ చైర్‌పర్సన్ కట్టా మంగ, వైస్ చైర్మన్‌లు గుజ్జర్లమూడి ప్రశాంత్‌కుమార్, తూనుగుంట్ల కాశీవిశ్వనాథ గుప్త, వైఎస్సార్ సీపీ మహిళా కన్వీనర్ కొత్తపల్లి శ్రీవాణి, వివిధ కార్పొరేషన్‌ల డైరెక్టర్‌లు, కౌన్సిలర్‌లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కో–ఆప్షన్ సభ్యులు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు. అలాగే స్థానిక కోర్టు ఆవరణంలో సీనియర్ సివిల్ జడ్జి టి.వెంకటేశ్వర్లు జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సివిల్ జడ్జి ఎల్.జగ దీష్‌కుమార్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి రూపశ్రీ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వడ్లమూడి ఉదయ్ ప్రసాద్, న్యాయవాదులు పాల్గొన్నారు. మార్కెట్‌యార్డు కార్యాలయ ప్రాంగణంలో చైర్మన్ గడ్డం కోటేశ్వరమ్మ, ఆర్‌సీ డిగ్రీ కళాశాల ఆవరణంలో ఐఆర్ఈఎఫ్ విద్యా సంస్థల అధినేత బిషప్ డాక్టర్ ఇమ్మానుయేలు రెబ్బా, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ విజయసారథి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో మల్లికార్జునరావు, పట్టణ సర్కిల్ పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ భరత్.. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు అన్నం సాయి ప్రసాద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు బేతపూడి వెంకటేశ్వర రావు, వాకా శివరామప్రసాద్, సుగ్గుల వెంకటేశ్వర రావు, నీరజ తదితరులు పాల్గొన్నారు.

నిజాంపట్నంలో.. గణతంత్ర వేడుకలు

నిజాంపట్నం: గణతంత్ర దినోత్సవ వేడుకలు మండలంలో ఘనంగా జరిగాయి. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శిరీష జాతీయ జెండాను ఎగుర వేసి వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో నాగలక్ష్మి జాతీయ జెండాను అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మోపిదేవి విజయనిర్మల హరనాథబాబు, జడ్పీటీసీ నర్రా సుబ్బయ్య, ఎంపీటీసీ సభ్యులు నాజర్‌ఖాన్ తదితరులున్నారు. స్థానిక నిజాంపట్నం పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ రమేష్, అడవులదీవి పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ రవి జాతీయ జెండాను ఎగుర వేశారు.

రాజ్యాంగ స్ఫూర్తితో ముందుకుపోవాలి

బాపట్ల: రాజ్యాంగ స్ఫూర్తితో అందరూ.. ముందుకుపోవాలని బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా స్థానిక రైల్వే స్టేషన్ వద్ద ఉన్న అంబేడ్కర విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ, మండల అధ్యక్షులు నరాలశెట్టి ప్రకాశరరావు, కోకి రాఘవ రెడ్డి, కాగిత సుధీర్‌బాబు, షేక్.సయ్యద్ పీర్, నాయకులు జోగి రాజా, అడే చందు, చింతల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే.. బాపట్లలోని కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ఆవరణంలో ఇన్‌చార్జి చైర్మన్ నరాలశెట్టి ప్రకాశరరావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు డైరెక్టర్లు పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండాను కమిసనర్ ఎ.భానుప్రతాప్ ఆవిష్కరించారు.

వేమూరులో గణతంత్ర దినోత్సవాలు..

వేమూరు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ కార్యక్రమంలో ఎంపీపీ యలమాటి మోహన్, జడ్పీటీసీ గాజుల హేమలత, వైస్ ఎంపీపీ ఎస్కే బాజీ, ఎంపీటీసీ సభ్యులు ఆలూరి యోనా, సూపరింటెండెంట్ అనూరాధ, వైఎస్ఆర్ సీపీ నాయకులు ఎస్‌కే బుజ్జి తదితరులు పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో డీటీ రాజా రమేష్, కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రంలో వైద్యులు మధు, పెరవలిలో పీహెచ్‌సీలో డాక్టర్ వెంకట్, పోలీస్ స్టేషన్‌లో సీఐ టి.వెంకటేశ్వరరావులు జెండా వందనం చేశారు.

భట్టిప్రోలులో..ఘనంగా గణతంత్ర దినోత్సవం

భట్టిప్రోలు: గణతంత్ర దినోత్సవ వేడుకలను మండలంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి, ఎంపీడీవో గుమ్మా చంద్రశేఖరరావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అంబేద్కర్, మహాత్మా గాంధీ, డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ చిత్రపటాలకు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఓలేరు, రాచూరు, చింతమోటు, పెసర్లంక, అక్లమూడి పంచాయతీలకు వచ్చిన టాయిలెట్ క్లీనింగ్ మిషన్లు, కన్నెగంటివారిపాలెం పంచాయతీకి ఫాగింగ్ మిషన్‌ను సర్పంచులకు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో జడ్పీటీసీ తిరువీధుల ఉదయభాస్కరి, సర్పంచ్ వేములపల్లి వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ కొతరపు పద్మావతి పాల్గొన్నారు.

కొల్లూరులో ఘనతంత్ర వేడుకలు

కొల్లూరు: గణతంత్ర దినోత్సవ వేడుకలను కొల్లూరు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఎంపీడీఓ ఐ.సత్యనారాయణరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ ఎ.శ్రీనివాసరావు జెండా వందనం గావించారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ శామ్యూల్ రాజీవ్‌కుమార్, పంచాయతీ కార్యాలయంలో ఈఓ బి.మల్లిఖార్జున జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. కొల్లూరులో నిర్వహించిన జెండా ఆవిష్కరణలో ఎంపీపీ కమ్మెల నాంచారమ్మ, జడ్పీటీసీ సభ్యుడు చొప్పర సుబ్బారావు, ఎంపీటీసీ సభ్యురాలు బుల్లా నవరత్నం, వైస్ సర్పంచి దూళిపూడి కృష్ణ పాల్గొన్నారు.



ఎంపీడీఓ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న ఎంపీడీవో, ఎంపీపీ వనజ



చెరుకుపల్లిలో గౌరవ వందనం చేస్తున్న ఎస్సై, విద్యార్థులు



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న డీన్ డాక్టరు వి.శ్రీనివాసరావు



దూళిపూడిలో గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ



మాంట్‌ఫోర్ట్ స్కూల్లో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

అవినీతి రహిత పాలన అందిస్తున్న సీఎం వైఎస్ జగన్

గడప గడపకు కార్యక్రమంలో ఎంపీ మోపిదేవి



సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎంపీ మోపిదేవి


నిజాంపట్నం: సంక్షేమ పథకాల నగదును నేరుగా లబ్ధిదారుని ఖాతాలో జమ చేసి.. అవినీతి రహిత పాలనను అందిస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిదని రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకట రమణారావు పేర్కొన్నారు. మండలంలోని కొత్తపాలెం గ్రామంలో రెండవ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలోనూ అమలుకాని సంక్షేమ పథకాలను ఏపీలో సీఎం జగనన్న అమలు చేస్తున్నారని కొనియాడారు. ఇంత అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని నడిపిస్తున్న సీఎంకు రానున్న రోజుల్లో అండగా నిలవాలని కోరారు. స్థానికంగా నెలకొన్న పలు సమస్యలను ఎంపీ మోపిదేవి దృష్టికి తీసుకురావడంతో.. సమస్యల పరిష్కారానికి అధికారులను ఆదేశించారు. సర్పంచ్ కొక్కిలిగడ్డ రవి, మోపిదేవి హరనాథబాబు, జడ్పీటీసీ నర్రా సుబ్బయ్య, ఎంపీటీసీలు గోపాలకృష్ణ, లంకె శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ ప్రసాదం వాసుదేవ, యార్లగడ్డ మదన్‌మోహన్, మాజీ సర్పంచ్ రామాని కోటేశ్వరరావు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు


చెరుకుపల్లి: రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు, గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకట రమణారావు పేర్కొన్నారు. ఆరుంబాక పంచాయతీ ఏమినేనివారి పాలెంలో గడప గడపకు కార్యక్రమం ద్వారా మంజూరైన రూ.20లక్షల నిధులతో గురువారం సీసీ రోడ్ల నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం జాతీయ రహదారి పక్కన వైఎస్సార్ సీపీ కార్యాలయ నిర్మాణానికి మండల నాయకులతో కలసి భూమి పూజ చేశారు. గ్రామ స్థాయి నుంచి పార్టీని మరింత పటిష్టం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలన్నారు. ఎంపీపీ మత్తి దివాకర రత్నప్రసాద్, పార్టీ కన్వీనర్ దొంతిబోయిన వెంకటేశ్వరరెడ్డి, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరక్టర్ కామినేని కోటేశ్వరరావు, పైనం ఏడుకొండలరెడ్డి, రావూరి నాగేశ్వరరావు, చెన్ను కోటేశ్వరరావు, తూము కోటేశ్వరరావు, బండారు రామారావు, తురిమెళ్ల శ్రీధర్, ఆంజనేయులు పాల్గొన్నారు.

వలస కూలీల పాకలు దగ్ధం

మంటల్లో చిక్కుకుని దంపతులకు గాయాలు



గాయపడిన దంపతులు



దగ్ధమవుతున్న పాకలు

కొల్లూరు: అగ్ని ప్రమాదంలో ఇటుక బట్టీలో పనిచేస్తున్న వలస కూలీల పాకలు దగ్ధమయ్యాయి. మంటల్లో చిక్కుకుని భార్య భర్తలు తీవ్రంగా గాయపడ్డారు. బుధవారం అర్ధ రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికుల కథనం మేరకు.. మండలంలోని పోతర్లంక పరిధిలో చిన కృష్ణారెడ్డి నిర్వహిస్తున్న ఇటుక బట్టీలో నెల్లూరు జిల్లా, కలువాయి నుంచి వచ్చిన వలస కూలీలు పనిచేస్తున్నారు. స్థానిక రోడ్డు వెంబడి పాకలు ఏర్పాటు చేసుకుని నివాసం ఉంటున్నారు. రేకుల పైకప్పుతో.. తాటాకు దడులు కట్టుకున్నారు. అర్ధరాత్రి అందరూ నిద్రిస్తున్న క్రమంలో తాటాకు దడులకు మంటలు అంటుకున్నాయి. 12 పాకలు.. ఒకదాని వెంబడి ఒకటి ఆనుకుని ఉండటంతో.. మంటలు క్షణాల్లో మొత్తం అంటుకున్నాయి. ఆకస్మాత్తుగా వ్యాపించిన మంటల నుంచి.. ప్రాణాలను కాపాడుకునేందుకు కట్టుబట్టలతో తలో దిక్కుకు పరుగులు తీశారు. పామర్తి బాబు, విజయలక్ష్మి దంపతులు మాత్రం మంటల్లో చిక్కుకుని తీవ్రంగా గాయపడ్డారు. విజయలక్ష్మి శరీరం 90 శాతం కాలిపోవడంతో ఆమె పరిస్థితి విషమంగా ఉంది. ఇద్దరినీ హుటాహుటిన 108 వాహనంలో తెనాలికి, అక్కడ నుంచి గుంటూరు జీజీహెచ్‌కు తరలించారు. సమాచారం అందుకున్న తహసీల్దార్ ఎ. శ్రీనివాసరావు, ఎస్ఐ శామ్యూల్ రాజీవ్‌కుమార్ ఘటనా స్థలాన్ని సందర్శించారు. అగ్ని ప్రమాదానికి గల కారణాలపై విచారణ చేపట్టారు. ప్రమాద సమయంలో సుమారు 40 మంది వరకు వలస కూలీలు, చిన్నారులు పాకల్లో నిద్రిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ప్రమాదం సంభవించడానికి కూలీలు వంట చేసుకునేందుకు ఉపయోగించే పొయ్యిలోని నిప్పులు లేదా విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. బాధితులకు దుస్తులు, ఇతర సదుపాయాలు కల్పించాలని ఇటుక బట్టీ యజమానిని అధికారులు ఆదేశించారు. కూలీల నివాసాల విషయంలో తగిన జాగ్రత్తలు పాటించకపోవడంపై యజమానిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలి

రేపల్లె రూరల్: వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం తెచ్చిన మూడు వ్యవసాయ చట్టాలను పూర్తిగా రద్దు చేసి, స్వామి నాథన్ కమిషన్ సూచన ప్రకారం పంటలకు మద్దతు ధర గ్యారంటీ చట్టం తేవాలని రైతు సంఘాల సమన్వయ సమితి నాయకులు గొట్టుముక్కల బాలాజీ, మండవ శోభారాణి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ పిలుపు మేరకు గురువారం రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కేంద్రాలలో నిర్వహిస్తున్న ట్రాక్టర్ల ర్యాలీకి సంఘీభావం గురువారం తెలిపారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద రైతు సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పి.నాంగాంజనేయులు, రైతు నాయకులు రాజ బాపయ్య, జి.శ్రీనివాసరావు, ఈశ్వరరావు, భాస్కరరావు, ఏఐటీయూసీ నాయకులు సీహెచ్ శివశంకర్, ఎం. దుర్గారావు, ఎస్ శ్రీనివాసరావు, పోతురాజు, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా పంచమి వేడుకలు

రేపల్లె రూరల్: సరస్వతీదేవి జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహించే పంచమి పర్వదిన వేడుకలను గురువారం పట్టణంలో వైభవంగా నిర్వహించారు. శ్రీ రామకృష్ణ విద్యా నిలయంలో సరస్వతీ అమ్మవారి ప్రతిమకు ప్రత్యేక పూజలు నిర్వహించి, సరస్వతీ హోమం చేశారు. అదేవిధంగా విద్యార్థులతో సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సమితి అధ్యక్షుడు ప్రభల సుబ్రహ్మణ్యం, కార్యదర్శి అన్నవరపు వెంకట శ్రీనివాసరావు, సభ్యులు కరి రవిబాబు, మద్ది బద్రీ నారాయణ, బొలిశెట్టి లక్ష్మి, మద్ది పద్మజ తదితరులు పాల్గొన్నారు.

గడప గడపలో సమస్యల పరిష్కారం

ఎమ్మెల్యే కోన రఘుపతి



కరపత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే కోన రఘుపతి

బాపట్ల అర్బన్: రాష్ట్రంలో అర్హులైన వారందరికీ.. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి పేర్కొన్నారు. మండలంలోని వెదుళ్ళపల్లిలో గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ తిరుగుతూ.. ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. వారికి చేకూరిన లబ్ధిని తెలియజేసి కరపత్రాలు పంపిణీ చేశారు. కాలనీ వాసులు తాగునీరు, డ్రెయినేజీ, రోడ్లు తదితర సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు కె.రాఘవరెడ్డి, ప్రజా పరిషత్ అధ్యక్షుడు చిన్న పోతుల హరిబాబు, మార్కెట్ యార్డ్ చైర్మన్ గమిని కృష్ణమూర్తి, సర్పంచ్ కుంచాల గోవిందమ్మ, వడ్డీ ముక్కల డేవిడ్, ఎంపీటీసీ శ్రీవాణి, ఎంపీడీవో గోపాలకృష్ణ, చర్ల రామయ్య, అడ్మిన్ విజయసారథి పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

గడప గడపకు కార్యక్రమంలో మంత్రి మేరుగ నాగార్జున



లబ్ధిదారులకు కరపత్రం అందజేస్తున్న మంత్రి మేరుగ నాగార్జున

అమర్తలూరు(వేమూరు): ముస్లిం, మైనార్టీ సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర సాంఘిక, సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున పేర్కొన్నారు. అమర్తలూరు మండల కేంద్రంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం గురువారం నిర్వహించారు. గ్రామంలో ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అమలును అడిగి తెలుసుకున్నారు. అమర్తలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.16.50 లక్షలతో ప్రహరీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్ కల్పించడంతో.. ముస్లింలు విద్యా పరంగా అభివృద్ధి చెందడం జరిగిందన్నారు. అలాగే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ముస్లింల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. తెలుగు దేశం ప్రభుత్వం ముస్లిం, మైనార్టీలకు ప్రాధాన్యం ఇవ్వలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాపర్ల నరేంద్ర, చందోలు డేవిడ్ విజయకుమార్, బొల్లిముంత ఏడుకొండలు, కో–ఆప్షన్ మెంబరు అరమండ మాణిక్యం, సర్పంచ్ దేవర కొండ రాము, షేక్ హుస్సేన్, చదలవాడ రమేష్, బర్మా ప్రవీణ్ కుమార్, దోవా రవీంద్రబాబు, నూతక్కి శంకర్, పోతర్లంక సురేష్, మానుకొండ దానియేలు, అమర్తలూరు వెంకయ్య, అంబటి రామోహన్ రావు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళల హ్యాండ్ బాల్ విన్నర్.. ఖాజీపాలెం



ఖాజీపాలెం క్రీడాకారులు

పిట్టలవానిపాలెం: మండలంలోని ఖాజీపాలెం డిగ్రీ కళాశాల మైదానంలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల మహిళల హ్యాండ్ బాల్ పోటీలు గురువారం జరిగాయి. ఈ పోటీల్లో 12 కళాశాలల నుంచి 100 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. హ్యాండ్ బాల్ ఫైనల్‌లో ఏఎన్‌యూ పై ఖాజీపాలెం కేవీఆర్, కేవీఆర్ అండ్ ఎంకేఆర్ కళాశాల జట్టు విజయం సాధించింది. ఓవరాల్ చాంపియన్‌షిప్‌ను ఖాజీపాలెం కళాశాల కై వసం చేసుకుంది. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 15 మంది క్రీడాకారులను యూనివర్శిటీ జట్టుకు ఎంపిక చేశారు. విజేతలకు బహుమతులను కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మంతెన శ్రీనివాసకుమార్, ఉపాధ్యక్షుడు మంతెన శివరామరాజు అందజేశారు. జాయింట్ సెక్రటరీ మంతెన కృష్ణంరాజు, ప్రిన్సిపల్ డాక్టర్ టి.శివప్రసాద్, ఏఎన్‌యూ యోగ కో–ఆర్డినేటర్ సూర్యనారాయణ, వ్యాయమ అధ్యాపకుడు రామకృష్ణారెడ్డి ఉన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
బాపట్ల డివిజన్
95055 07638 (బాపట్ల)
90102 23706 (వేమూరు, రేపల్లె)
Office mail : sakshigntadvt@gmail.com